ప్రజాశక్తి

శుక్రవారం 24 జనవరి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కృష్ణా, ఎన్‌టిఆర్ కలెక్టర్లకు అవార్డులు

• 25న ప్రదానం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), విజయవాడ : కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లు డి.కె.బాలాజీ, డాక్టర్ జి.లక్ష్మీశలకు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డులు లభించాయి. ఈమేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులుగా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనపరిచినందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు వీరిని ఎంపిక చేసింది. ఈనెల 25న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఈ అవార్డులను వారికి ప్రదానం చేయనున్నారు.

కృష్ణా కలెక్టర్ డి.కె.బాలాజీ; ఎన్‌టిఆర్ కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

సూర్య ఘర్ అవగాహనా ర్యాలీలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తదితరులు

ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా అడుగులు

• కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాను పునరుత్పాదక ఇంధన హబ్‌గా తీర్చిదిద్దే బహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. విద్యుత్ శాఖ, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో జరిగిన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన జనజాగతి ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. సూర్యఘర్ పథకం ద్వారా స్థానిక నివాసి ఆర్.వీరరాఘవయ్య 15 రోజుల క్రితం ఏర్పాటుచేసుకున్న సోలార్ ప్యానెల్ వ్యవస్థను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఇంటి పైకప్పుపై అధిక రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఈ పథకం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దష్టిపెట్టినట్లు వివరించారు. ఈనేపథ్యంలో పథకాన్ని జిల్లాలో పెద్దఎత్తున అమలుచేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కషిచేస్తున్నట్లు తెలిపారు. రూ.2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ.78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. దాదాపు 20 ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చని, మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందొచ్చని తెలిపారు. ఈ విధంగా గత రెండు నెలల్లో లబ్ధిదారులకు రూ.33 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల కనెక్షన్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇప్పటివరకు దాదాపు 60 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్

(మిగతా 2లో)

సిఆర్‌డిఎ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న కె.కన్నబాబు

ఎపి సిఆర్‌డిఎ కమిషనర్‌గా కన్నబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఎపి సిఆర్‌డిఎ) కమిషనర్‌గా కె.కన్నబాబు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయంలో ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఎ అదనపు కమిషనర్లు మల్లారపు నవీన్, జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన అన్ని విభాగాల ఇన్చార్జులను పరిచయం చేసుకున్నారు. ఆయా విభాగాల్లో జరుగుతున్న అభివద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. సిఆర్‌డిఎ సిబ్బంది కూడా కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

బందరు మెడికల్ కాలేజీ పోస్టులకు 4,579 దరఖాస్తులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

బందరు మెడికల్ కాలేజీలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు విధించిన గడువు గురువారంతో ముగిసింది. 29 విభాగాల్లో 142 పోస్టులకు 4,579 మంది దరఖాస్తు చేశారు. ఈ పోస్టులకు ఈనెల 17 నుంచి 23వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించారు. 22వ తేదీ వరకు 3112 దరఖాస్తులు రాగా, చివరి రోజు అత్యధికంగా 1,467 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను విభాగాల వారీగా విభజించి ప్రతిభ ఆధారంగా అర్హులకు పోస్టింగ్‌లు ఇస్తామని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ టిటికె రెడ్డి తెలిపారు.

31 వరకు విఎంసి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ గడువు

వార్త 2లో

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి కె.పార్థసారథి, ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

• మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి- చందర్లపాడు : కూటమి ప్రభుత్వ అభివద్ధి పనులతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని రాష్ట్ర గహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ.51 లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను మంత్రి సారథి... నందిగామ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల శివారు లక్ష్మీపురంలో హౌసింగ్ కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును, అనంతరం పలు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతోపాటు అభివద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కషిచేస్తోందని వివరించారు. సిఎం చంద్రబాబుతోపాటు మంత్రి లోకేష్ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. పల్లెల్లో రహదారులు, డ్రైనేజీ తదితర వ్యవస్థలను ఆధునికీకరించడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సమగ్ర ప్రణాళికతో అభివద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. సిఎం చంద్రబాబుపై నమ్మకంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గూగుల్, టిసిఎస్, రిలయెన్స్

(మిగతా 2లో)

వైసిపి కృష్ణా జిల్లా ముఖ్య నేతల భేటీ

• వైవి.సుబ్బారెడ్డి హాజరు

ప్రజాశక్తి - విజయవాడ

వైసిపి రీజినల్ కోఆర్డినేటర్, ఎంపి డాక్టర్ వైవి.సుబ్బారెడ్డి అధ్యక్షతన గురువారం కష్ణాజిల్లాకు చెందిన పలువురు ముఖ్యనేతలు సమావేశమయ్యారు. వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకటరామయ్య (నాని) నేతృత్వంలో జిల్లాలోని పార్టీ నియోజకవర్గాల ఇన్చార్జులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎంఎల్‌ఎ కైలే అనిల్ కుమార్, మచిలీపట్నం, పెడన, పెనమలూరు నియోజకవర్గాల ఇన్చార్జులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), ఉప్పాల రాము, దేవభక్తుని చక్రవర్తి పాల్గొన్నారు. పలు అంశాలపై వారు చర్చించుకున్నారు.

సమావేశంలో వైవి.సుబ్బారెడ్డి, పేర్ని నాని, కొడాలి నాని, కైలే అనిల్, కృష్ణమూర్తి, ఉప్పాల రాము

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 24వ తేదీ ఉదయం 8 నుండి 10 గంటల వరకు 11 కెవి రైతుబజారు ఫీడర్ మరమ్మతుల నిమిత్తం యార్డ్ రోడ్, లూనా సెంటర్, ఎంకె బేగ్ స్కూల్, చల్లగాలి ఐజాయ రోడ్, లెనిన్ సెంటర్, రైల్వే ట్రాక్ రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ విజయవాడ కార్యనిర్వాహక ఇంజినీరు పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని సూచించారు.

పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ వాస్తవ్యులు కనకపూడి వాసంతి తండ్రి వెంకటేశ్వరరావు చెందిన పదవ తరగతి ఒరిజినల్ మార్కులు మెమో సర్టిఫికెట్ పోయినది. హాల్ టిక్కెట్ నెం. 1322150064-1, ఆధార్ నెం. 325827907604. ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తము గాంధీ సెంటర్ కు బైక్ పై వెళ్లుతుండగా మార్గ మధ్యలో జారి పోయినది. సదరు సర్టిఫికెట్ దొరికిన వారు సెల్ నెం. 7995628863 కు పోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

పేరు సవరణ

నా పేరు వీర్ల సునీత, (old name **SUNEETHA**) w/o వీర్ల సతీష్, D/o తాడికొండ రంగారావు, ఫ్లాట్ నెంబర్ 501, సుందర్స్ ఈస్ట్, బృందావన కాలనీ పోరంకి, కృష్ణాజిల్లా 521137. నా పేరును **వీర్ల సునీత** (new name **SUNITHA**) గా మార్చుకోవటం జరిగినది. ఆధార్, పాన్ కార్డ్, పాస్ పోర్టు నిమిత్తం.

ఇంటిపేరు సవరణ

వీరల సతీష్ (old name **VEERALA SATISH**) s/o వీర్ల శేషగిరిరావు. ఫ్లాట్ నెంబర్ 501, సుందర్స్ ఈస్ట్, బృందావన కాలనీ పోరంకి, కృష్ణాజిల్లా 521137. నా పేరును **వీర్ల సతీష్** (new name **VEERLA SATISH**) గా మార్చుకోవటం జరిగినది. ఆధార్, పాన్ కార్డ్, పాస్ పోర్టు నిమిత్తం.

నారా లోకేష్ పట్టుదల గల నేత

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా, ఎంపి శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : క్రమశిక్షణ, పట్టుదల, కార్యదక్షతకు మారుపేరు మంత్రి నారా లోకేష్ అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్ బ్యాంక్ కాలనీలో జరిగిన మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో పల్లా శ్రీనివాస్ యాదవ్, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పాల్గొని కేక్ కట్ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆ ప్రాంతంలో రూ.19.92 లక్షలతో నిర్మించనున్న దీప్తి భవన్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ తదితరులు పాల్గొన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్

ఎంపి కేశినేని చిన్ని కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపి కేశినేని శివనాథ్ కేక్ కట్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 40వ డివిజన్ భవానీ పురం బ్యాంక్ సెంటర్ గాంధీ బొమ్మ రోడ్ వద్ద ఎంపి కేక్ కట్ చేశారు. అలాగే ఎంపి కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని గురువారం గాంధీజీ మున్సిపల్ హైస్కూల్‌లో ప్రారంభించారు.

1 నుండి ఎంబివికెలో బ్యూటీషియన్, టైలరింగ్ శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ : గవర్నరుపేట రాఘవయ్య పార్క్ సమీపంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో బ్యూటీషియన్, టైలరింగ్‌లో శిక్షణకు ఫిబ్రవరి 1వ తేదీ నుండి కొత్త బ్యాచ్‌లను ప్రారంభించనున్నట్లు ఎంబివికె మహిళా శిక్షణా విభాగం బాధ్యులు పి.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. బ్యూటీషియన్ కోర్సు మూడు నెలలు, టైలరింగ్ కోర్సు నాలుగు నెలలపాటు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 30వ తేదీలోపు గవర్నరుపేట, ఆకులవారివీధి, రాఘవయ్య పార్క్ సమీపంలోని ఎంబివికె కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 7382193413, 9490098021 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

31 వరకు విఎంసి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ గడువు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నూతన భవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో పాయకాపురం కాలనీలు, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలవారికి గతంలో విఎంసి వారు జారీ చేసిన పట్టాను రిజిస్ట్రేషన్ చేసేందుకు ఈనెల 31వ తేదీ వరకు గడువు విధించినట్లు ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో పదేళ్లకు మంచి నివసిస్తున్న వారు విజయవాడ నగరపాలక సంస్థ వారు జారీ చేసిన పట్టాను ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోని వారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గజం రూ.100లకే రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారు తమతోపాటు ఇంటి పట్టా, లింక్ డాక్యుమెంట్లు, యజమాని ఆధార్ కార్డ్, ఇంటి పన్ను రసీదు, ఇద్దరు సాక్షులు వారి ఆధార్ కార్డులతో వచ్చి ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.

గ్రంథాలయ పాఠకునికి బిఎస్ఎఫ్‌లో ఉద్యోగం

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోనిచిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం పుస్తక విభాగాన్ని ఉపయోగించుకుని గ్రంథాలయ పాఠకుడు కె.మణికంఠ బిఎస్ఎఫ్‌లో ఉద్యోగం సాధించినట్లు గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ తెలిపారు. మాట్లాడుతూ చిత్త రంజన్ గ్రంథాలయం నిరుద్యోగ యువతీ యువకులకు దిక్సూచి గా ఉందని అన్నారు. ప్రణాళిక బద్ధంగా ఇష్టపడి కష్టపడితో ఉద్యోగాలు సాధించడం సులభమేనన్నారు.

ప్రకటన

నా క్లయింటున్నూ గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, కాజ గ్రామం, వెంకట రెడ్డిపాలెం డోర్ నెం.1-95రు కాపురస్తులు పిట్టల శ్రీనివాసరావు గారి భార్య పిట్టల లక్ష్మీత్రివేణి గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా... ఎన్‌టిఆర్ జిల్లా, మూలపాడు, డోర్ నెం.7-80రు కాపురస్తులు కాకి బాబూరావు గారి భార్య కాకి పార్వతి గారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేసుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించి విక్రయ అగ్రిమెంటును పొందియున్నారు. కావున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు క్రయమును పొందుటలో ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు, క్లయిములు, తనఖాలు, భాగలబ్ధ తగాయిదాలు, మరి ఏవిధమైన లావాదేవీలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 3 రోజులలోగా తగిన ఆధారములతో లిఖిత పూర్వకముగా రిజిస్టర్ పోస్టు ద్వారా ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయ గలరు. గడువులోపు ఏ విధమైన అభ్యంతరములు రానియెడల షెడ్యూలు ఆస్తిని నిర్వివాదమైన ఆస్తిగా భావించి నా క్లయింటు పేరునగానీ వారు కోరిన వారి పేరున గానీ రిజిస్ట్రేషన్ పొందగలరు. గడువు దాటిన తరువాత వచ్చిన ఎటువంటి అభ్యంతరములు నా క్లయింటును గానీ షెడ్యూలు ఆస్తిని గానీ బైండు చేయజాలవు. **షెడ్యూలు:** లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలం, మూలపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన మూలపాడు గ్రామ ఆర్.ఎస్.నెం.21-1ఎ1రు దాఖలా య.0-59ట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమికి **హద్దులు: తూర్పు:** నత్తా సుబ్బారావు గారి భూమి (మార్పు కాబడిన రీత్యా ప్రస్తుతం రోడ్డు), **దక్షిణం:** గొట్టిముక్కల జోజి గారి భూమి, ప్రస్తుతం ప్రత్తిపాటి విష్ణువర్ధనరావు గారి భూమి, **పడమర:** వాసం అప్పారావు గారి భూమి, **ఉత్తరం:** కొండ పోరంబోక. యీ నాలుగు హద్దుల మధ్య య.0-59 సెంట్లు లేక హె.0-2387ర్లు స్థిరాస్తి శేరి మెరక భూమి మాత్రము, మరియు లోగడ నుండి గల రివాజు దారి హక్కులు, కాలి నడక హక్కులతో సహాయున్నూ, సదరాస్తిపై గల యావత్తు యీజ్‌మెంట్ హక్కులతో సహా.

వి. లక్ష్మీనారాయణ, పి. మణికంఠ సాయి,
ఎల్.ఎం. ప్రమోద్ చల్లా, అడ్వకేట్స్
డోర్ నెం. 29-13-18, మల్లికాంబ వీధి,
కాళేశ్వరరావు రోడ్డు, సూర్యారావుపేట,
విజయవాడ-520002. సెల్: 9848536066

ది.23-01-2025 విజయవాడ

IN THE COURT OF THE MVACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
MV.O.P No. 485 OF 2024

BETWEEN:-
Ambati Sirisha ...**Petitioners**
AND
Vijayawada Municipal Corporation & Others ...**Respondents**

To,
R-3) Sunil Matthe S/o Kutumba Rao, Aged Major, Occ:- Driver, R/o, H.No.1-3/4-145, Vadru Vari ST, Four Piller Center, Near RCM Church, Vijayawada Urban - 520012.

Please take notice that petitioners filed the above case against you and others for compensation under Sec. 166 of M.V Act for the injury sustained by Ambati Sirisha in a road accident on 27-10-23 at about 08.30 Hours and the above case is posted on 03-2-2025 at 10:30 AM for your appearance and counter. If you fail to appear before Hon'ble Court on specified date and time either in person or through an advocate else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

P.SUDHEER
A.V.APPA RAO
S.DHEERAJ KUMAR
Advocates
H.No.16-2-145/8/3, Malakpet, Hyderabad-500036.
Cell No.9642466633.

IN THE COURT OF THE MVACT CUM XI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No. 2077 OF 2022

Between:
Siva Kumari and others ... Petitioners
A N D
APSRTC & Others ...Respondents

To,
1. K. Sunil Kumar, S/o. Sivalinga Prasad, Aged: Major, Occ: Business, R/o. 73-5-5, Thotavari Street, Patamata, Vijayawada, Krishna District.
2. B. Ravi Naik, S/o. Venkateswara Naik, Aged Major, Occ: Driver, R/o. 3-45, Karempudi, Palnadu, A.P.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for the death of by name K. Tirupathi Swami, in a motor vehicle accident which occurred on 29-09-2022 under the limits of **P.S. Sattenapalli**

The above case is posted to **13-02-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]
Sd/- **K. ANAND REDDY,**
D. VENKAT RAMANA, Advocates
COUNSELS FOR THE PETITIONERS
Off: Flat No. 212, Jamuna Towers,
Opp: Yashoda Hospital, Malakpet,
Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

గ్రామ పంచాయితి కార్యాలయం, మల్కాపురం

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన తేది : **09-03-2024**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, మల్కాపురం గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 13-03-2024 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-1ఒక్కరు	01-04-2024 నుండి 31-03-2025	5,000/-
2.	పారిశుధ్య పనులు-5 వ్యక్తులు	01-04-2024 నుండి 31-03-2025	
3.	వీధి దీపములు నిర్వహణ-1ఒక్కరు	01-04-2024 నుండి 31-03-2025	

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ అంబోజి పుల్లారావు
సర్పంచ్
గ్రామ పంచాయితి మల్కాపురం
జగ్గయ్యపేట మండలం,ఎన్‌టిఆర్‌జిల్లా

సం/- ఎ.శ్రావణ్‌కుమార్
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి మల్కాపురం
జగ్గయ్యపేట మండలం,ఎన్‌టిఆర్‌జిల్లా

గ్రామ పంచాయితి కార్యాలయం, వేదాద్రి

జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన తేది : **09-03-2024**

ఎన్‌టిఆర్‌జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామ పంచాయితి నందు ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది. 13-03-2024 తేదీ మధ్యాహ్నం 12 గం.ల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయములు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరాలు	కాలపరిమితి	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ-1ఒక్కరు	01-04-2024 నుండి 31-03-2025	5,000/-
2.	పారిశుధ్య పనులు-5 వ్యక్తులు	01-04-2024 నుండి 31-03-2025	
3.	వీధి దీపములు నిర్వహణ-1ఒక్కరు	01-04-2024 నుండి 31-03-2025	

గమనిక : గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితి నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితి వారికి పూర్తి అధికారం కలదు.

సం॥ గుదారు పేరయ్య
సర్పంచ్
గ్రామ పంచాయితి వేదాద్రి
జగ్గయ్యపేట మండలం,ఎన్‌టిఆర్‌జిల్లా

సం/- ఎ.శ్రావణ్‌కుమార్
పంచాయితి కార్యదర్శి,
గ్రామ పంచాయితి వేదాద్రి
జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా

మొదటిపేజీ తరువాయి

ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా అడుగులు

చేయించుకుం టున్నారన్నారు. సౌర శక్తి ద్వారా కాలుష్యం లేని పర్యావరణ హిత ఇంధనాన్ని పొందొచ్చన్నారు. పథకం అమల్లో జిల్లాను నెంబరు 1గా నిలిపేందుకు, పునరుత్పాదక ఇంధన రంగంలో స్వయంసమద్ధి దిశగా అడుగులువేసేందుకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, నోడల్ అధికారి ఎం.భాస్కర్, సర్పంచ్ ఆర్.పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ టీవీవీఎస్ ప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

వంటి పెద్ద సంస్థలతో జరిపిన చర్చలు ఫలిస్తున్నాయని మంత్రి పార్థసారథి వివరించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ప్రెసిడెంట్ కోట వీర బాబు, టిడిపి నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, ఉన్నం నరసింహారావు, మాజీ ఎంపిపి బొందలపాటి రామకృష్ణ, ఆళ్ల రామారావు, మేకల సుధాకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE XIV ADDL. DISTRICT JUDGE COURT AT VIJAYAWADA
E.A.No.13/2019 in E.P.No.84/2012 in O.S.No.54/2011

Between:
Chirala Seetha Mahalakshmi .... DHR
W/o. Srinivasa Reddy, R/o. Pathanandayapalem, Karlapalem Mandal, Bapatla Taluka, Guntur Dist.
AND
Akunuru Durga Bhavani W/o. Ananda Krishna, R/o. Block No.43/108, PT Colony, Ajith Singh Nagar, Vijayawada - 520015 . ... JDR.

పైన తెలిపిన పిటీషన్ ఇ.ఏ. నెం. 13/2019 ఇన్ ఇ.పి.నెం. 84/2012 ఇన్ ఓ.ఎస్.నెం. 54/2011 లోని ఉత్తర్వుల ప్రకారం అందులోని ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది.03-02-2025న వాయిదా అయి వున్నది. కావున మీరు గానీ, మీ తరపు న్యాయవాది గానీ సదరు వాయిదా రోజు ఉదయం గం.10.30 ని.లకు సదరు కోర్టుకు హాజరు కావలసినదిగా మీకు తెలియజేయడమైనది. మీరు ఆ రోజు కోర్టుకు హాజరు అవ్వనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానము చేయగలరు.

చిగులూరి కృష్ణారావు
పిటీషనర్ తరపు న్యాయవాది
విజయవాడ. సెల్: 9849954466

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
E.P.No.30/2021 in O.S.No.392/2006

BETWEEN:
Sri Karanam Janardhan Rao .....Decree Holder.
AND:
Hyder Ali Khan (died) and etc., ...Judgment Debtors.

To:
The 9th Judgment Debtor:
Sakeena Begum, W/o Nisma Ali, Aged about 50 years, Door No.30-22-26, Durga Agraharam, Vijayawada.

Please take notice that the above execution application filed by the decree holder against you and other judgment debtors, which is posted to **10-02-2025** and you have directed to appear before the said Honourable Court at **10-30 A.M.** either personally or through an advocate, failing which the matter will be decided in your absence with the material available on record.

B.V.R.K PRASAD
Advocate for Daree holder
Near Employement office,
Balaji Nagar, Vizianagaram,
Cell: 9440345437

ఉయ్యూరులో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ వాడకం పై ప్రతీ ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి స్వర్ణ శ్రీనివాస్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో బాగంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు హెల్మెట్ వాడకం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు న్నారు. గురువారం మచిలీపట్నం జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి హెల్మెట్ ధరించని వాహన దారులకు హెల్మెట్ అవసరాన్ని వివరించి, హెల్మెట్ కల్గి ఉండి ఆ సమయంలో దరించక పోతే తీసుకు వచ్చి ధరించేటట్లు, అక్కడకక్కడే వారి చేత బిఐఎస్ మార్క్ హెల్మెట్ కొనుగోలు చేసుకునే విధంగా రవాణా, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేసారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తా మంటూ వారితో ప్రతిజ్ఞ చేయించారు. రహదారి భద్రతపై అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** రోడ్డు నియమ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రమాదాలకు తావులేకుండా గమ్యానికి చేరాలని ఉయ్యూరు ఆర్టీఓ సుబ్బారావు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవా ల్లో భాగంగా గురువారం స్థానిక ట్యాక్సీ స్టాండ్ వద్ద కారు, ఆటో ఇతర వాహనాల డ్రై వర్లకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. వాహనాలు న డిపే సమయంలో జాగ్రత్తతో వ్యవహరించి ప్రమాదాలు జరుగకుండా చూడాలన్నారు. రోడ్డు భద్రపై డ్రైవర్లకు ఎంవీఐ ఆయేష పలు సూచనలు చేశారు. **ప్రజాశక్తి - గుడివాడ** :ప్రతి వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.సంగీతరావు అన్నారు. గురువారం స్థానిక ఎస్‌పిఎస్ ఉన్నత పాఠశాలలో రవాణ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రత ప్రచార వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు హెల్మెట్ ఉపయోగాలు వివరించారు. 2టౌన్ సి.ఐ నాగదుర్గాప్రసాద్, ట్రాఫిక్ ఎఎస్ఐ రత్నరాజు, ఎఎస్ఐ గోవర్ధనరావు, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు పురస్కరించుకొని రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు, గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వాసా పెద్దిరాజు ఆధ్వర్యంలో గురువారం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గన్నవరం శ్రీ చైతన్య స్కూల్ నుండి గాంధీ సెంటర్ వరకు విద్యార్థులతో కలిసి ప్రత్యేక వాకథాన్ నిర్వహించారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

కృష్ణాయూనివర్శిటీలో నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి మహోన్నత వ్యక్తుల ఆశయాలను పాటించడం ప్రతి ఒక్క భారతీయుడి బాధ్యత అని తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్‌రావు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితంలో ఉన్న ప్రేరణాత్మక ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి. సత్యనారాయణ , డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ ఎన్.వి.ఎస్ సూర్యనారాయణ, ఆర్‌ఐలు ఎం.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాదీంద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుబాష్ చం ద్రబోస్ ఆశయాలు, త్యాగాలు స్పూర్తిదాయకమని ఎంపీడీవో జీఎస్ వీ శేషగిరిరావు అన్నారు. సుభాష్ చంద్రబోస్ 128 జయంతి పురస్కరించుకుని ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, ఏఓ శివశంకరరావు, ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే ఏజీఅండ్ ఎస్ జి ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చం ద్రబోస్ జయంతి నిర్వహించి ఆయన చిత్రపటంవద్ద నివాళులర్పించారు. దేశ స్వాతం త్ర సాధనకు సుభాస్ చంద్రబోస్ పోరాటాలను అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నూకలసాంబశివరావు, అధ్యక్ష కార్యదర్శులు సత్తార్, పూర్ణచంద్రరావు గుర్తుచేశారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కొరకు బ్రిటీష్ వారితో పోరాటం కొరకు సైన్యాన్ని తయారు చేసి విజయం సాధించి నేతాజీ గా పేరు గాంచిన గొప్ప వ్యక్తిని తెలిపారు.కార్యక్రమం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కెయూ లో నేతాజీకి నివాళులు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కష్ణా విశ్వవిద్యాలయం లో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. నేతాజీ చిత్ర పటానికి రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే సమయంలో విశ్వవిద్యాలయంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నీ కలిసేందుకు వచ్చిన కష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎం ఎల్ సి అభ్యర్థి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎం ఎల్ సి రామకష్ణ లు కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలకు ప్రణాళికబద్ధంగా సిద్ధం కావాలి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : విద్యార్థులు పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. స్థానిక కేంద్రీయ విద్యాలయా లో పరాక్రమ దివస్ ను పురస్కరించుకొని పరీక్షా పే చర్చ లో భాగంగా జిల్లాస్థాయి క్విజ్ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఒత్తిడితో కూడిన విద్య వలన విద్యార్థులు పరీక్షలు అంటే భయాందోళనకు గురవుతున్నారన్నారు. అందువలన విద్యార్థులను పరీక్షల్లో సంసిద్ధులు చేయడానికి ఉపాధ్యాయులు వారికి సరైన విద్యాబోధన చేసి సంబంధిత విషయ పరిజ్ఞానాన్ని సక్రమంగా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో పరీక్షలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షా పే చర్చ జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో వంద మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ పోటీల్లో పోరంకి కు చెందిన చిగురుపాటి కష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులైన తాహిర్ ప్రథమ, అసుతోష్ ద్వితీయ, జస్వంత్ తతీయ స్థానాలు పొందగా వారికీ బహుమతులను ప్రదానం చేశారు. జ్యూరీ సభ్యులు రేమ్య దినేష్, జాలాది సత్యనారాయణ, వి.రౌల్ వెక్కో, ఎన్ శ్యామసుందరి, అబ్దుల్ ఖాదర్, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

గుడ్లవల్లేరు పిహెచ్‌సి తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అవుట్ పేషెంట్లు ఎక్కువగా వైద్యానికి ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. మందులు అందుబాటులో ఉన్నాయా అని వైద్యులను అడిగారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారని వైద్యులు తెలిపారు. గోల్డెన్ అవర్‌లో చేసే ఇంజక్షన్ అందుబాటులో ఉండాలని అన్నారు. దానికి సంబంధించిన ఇంజక్షన్ గుడివాడ, పామర్రు, మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంటాయని వైద్యులు తెలపగా ఇక్కడ కూడా అందు బాటులో ఉండే విధంగా పై అధికారులతో మాట్లాడతానని తెలిపారు. ఆసుపత్రిలో ప్రతిగధిని తనిఖీ చేసి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని, వెంకటాద్రి, మాజీ సర్పంచ్ బాలాజీ , రాజా, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణ వేదిక నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-గన్నవరం : శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణవేదిక నిర్మాణానికి గన్నవరం శివారు మర్లపాలెం చెందిన జాస్తి శివ ప్రసాద్ నాగ మల్లిక దంపతులు 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ నిర్వాహకులు జాస్తి శ్రీధర్‌రావుకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



వాహనం ఢీకొని హోంగార్డు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : మచిలీపట్నం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహించుకుని స్వగ్రామానికి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని హెూంగార్డ్ మృతి చెందిన సంఘటన ఘంటసాల మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల అందించిన వివరాల మేరకు చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన గొరిపర్తి యశ్వంత్ (20) సుమారు నెలరోజుల క్రితం హెూంగార్డుగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందాడు. మచిలీపట్నం హెడ్ క్వార్టర్స్ లో ఉద్యోగం చేస్తున్న యశ్వంత్ గురువారం ఉదయం స్వగ్రామైన మంగళాపురం వస్తుండగా ఘంటసాల మండలం ఎండకుదురు శివారు జీలగలగండి సమీపంలోని దెయ్యపు కాలువ వద్ద జాతీయ రహదారి పై గుర్తుతెలియని వాహనం ఢీకొనగా తలకు తీవ్ర గాయమైంది. అక్కడ స్థానికులు గుర్తించి 108 వాహనం ద్వారా మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ వెళ్లాలని సూచించగా విజయవాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు యశ్వంత్ అప్పటికే మతి చెందినట్లు తెలిపారు. హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న యశ్వంత్ తండ్రి శ్రీనివాసరావు ఏడాది క్రితం గుండెపోటుతో మరణించగా ఆ ఉద్యోగాన్ని కారుణ్య నియామకం కింద కుమారుడైన యశ్వంత్ ఇచ్చారు. యశ్వంత్ తల్లి నాగ కోటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘంటసాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ పద్మారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హుండీ దొంగ అరెస్టు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో హుండీ దొంగతనం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాలు పట్టించాయని కోడూరు ఎస్సై కే చాణిక్య తెలిపారు. బుధవారం కోడూరు అయ్యప్ప స్వామి దేవాలయంలోని హుండీని దొంగలించారని ఆలయ ధర్మకర్త బడే భావన్నారాయణ ఫిర్యాదు మేరకు ఆలయం వద్ద ఉన్న సిసి ఫుటేజ్ నీ పరిశీలించి హుండీ దొంగిలించిన తమ్ము వీర రాఘవయ్య ను 24 గంటల లోపు అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసి దొంగిలించిన నగదు రికవరీ చేసినట్లు తెలిపారు.

లక్ష్మీ కుమారి మృతికి సంతాపం

ప్రజాశక్తి-చల్లపల్లి : మండలం లక్ష్మీపురంలో పాస్టర్ గుడిసేవ ప్రదీప్ కుమార్ మాతృమూర్తి గుడిసేవ లక్ష్మీ కుమారి (దీనమ్మ) గురువారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల దివిసీమ పాస్టర్లు సంతాపం తెలిపారు. లక్ష్మీకుమారి పార్థివ దేహాన్ని చల్లపల్లి, మొవ్వ మండల సిపిఎం కార్యదర్శులు యద్దనపూడి మధు, శీలం నారాయణరావు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, నాయకులు పల్లె సుబ్బారావు తదితరులు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : కృష్ణా జిల్లా పోలీసు కార్యాలయంలోని మోటార్ ట్రాన్స్పోర్ట్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు హెూంగార్డులు ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించి మెయిన్స్ పరీక్షకు అర్హత పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్‌రావు హెూంగార్డుల కషిని ప్రశంసిస్తూ, మెయిన్స్ పరీక్షకు కావలసిన మెటీరీయల్‌ను గురువారం ఉచితంగా అందించారు. అడిషనల్ ఎస్పీ ఏఆర్ బి. సత్యనారాయణ , ఆర్‌ఐలు వై.రవి కిరణ్, ఎం.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి సెపక్ తక్రా నేషనల్ టోర్నీ

విజయవాడ చేరుకున్న 12 రాష్ట్రాల జట్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ సేపక్ తక్రా అండర్-14 బాలబాలికల టోర్న్ మెంట్ 2024-25ను ఈ నెల 24 నుండి 27 వరకు కేబీసీ జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ పటమటలో జరుగుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పటమట స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ ఫ్లడ్ లైట్స్ వెలుగులో టోర్నమెంట్ నిర్వహణ, రెండు ఫ్లడ్ లైట్ కోర్టులతో సహా మొత్తం నాలుగు కోర్టులు సిద్ధం ఇందుకోసం సన్నద్ధం చేశారన్నారు. ఇందుకోసం విజయవాడ నగరం ఆతిధ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఉమ్మడి కృష్ణాజిల్లా శాఖ సంయుక్తంగా ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నాయన్నారు. 12 రాష్ట్రాలు పాల్గొనే ఈ టోర్నమెంట్ కోసం నాలుగు కోర్టులు సిద్ధం గా ఉన్నాయన్నారు. దీనిలో ఫ్లడ్ లైట్లతో కూడిన రెండు కోర్టుల్లో లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారన్నారు. మైదానంలో 12 రాష్ట్రాలకు చెందిన టీమ్స్ ప్రాక్టీస్ ను ప్రారంభించాయన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు, సమగ్రశిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టోర్నీ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు

విద్యార్థులకు ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్‌పై శిక్షణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: 2021లో ప్రారంభించిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్ధులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఏడుకొండలు తెలిపారు. నగరంలోని ఓ హెూటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 8 రాష్ట్రాలలోని 272 జిల్లాల్లో 3 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, 20 వేల మందికి పైగా ఉపాధ్యాయులకు విజయవంతంగా శిక్షణ ఇచ్చిందని తెలిపారు. అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్ యొక్క 'కెరీర్స్ ఆఫ్ ది ఫ్యూచర్' ద్వారా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధానంగా టైర్ 2 నగరాల్లో నివసించే 6 అంతకంటే ఎక్కువ తరగతుల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, నిర్వహించినట్లు తెలిపారు. హిందీ, ఇంగ్లీష్, తమిళం, తెలుగు, కన్నడ, ఒరియా మరియు మరాఠీతో సహా ఏడు భారతీయ భాషలలో ఆకర్షణీయమైన, బహుభాషా అభ్యాస సామగ్రిని వారికి అందిస్తుందని తెలిపారు.

గురుకుల విద్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రంగాపురం గ్రామంలోని బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల(బాలికలు) రెసిడెన్షియల్ స్కూల్‌ను మండల స్పెషల్ ఆఫీసర్ పి.బాలజికుమార్ జిల్లా హార్టికల్చర్ అధికారితో కలిసి తహశీల్దార్ సుశీలాదేవి తనిఖీ చేశారు. సిబ్బంది, విద్యార్ధులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, గ్రామ రెవిన్యూ అధికారి రాజేష్ పాల్గొన్నారు.

ఫెర్రీలో దొంగలు హల్‌చల్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఆర్టీసీ కాలనీలో బుధవారం రాత్రి దొంగలు పడిన సంఘటన జరిగింది. చోరీలో నలుగురు వ్యక్తులు పాల్గొన్నట్లు సిసి కెమెరాలో రికార్డు ద్వారా కనుగొన్నారు.స్థానికుల ప్రకారం దొంగలు పక్కా పథకం ప్రకారం దొంగతనానికి పాల్పడినట్లు భావిస్తున్నారు. పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి చోరీకి పాల్పడినట్లు అంచనా వేస్తున్నారు. వృద్ధ దంపతులను టార్గెట్ గా చేసుకొని నగలు, నగదు లూటి చేసినట్లు తెలుస్తోంది.తాళం వేసిన గదిని పగలగొట్టి ఇంట్లోకి చొరబడినట్లు అంచనా వేశారు. 16 కాసుల బంగారం, రూ.10 వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి చోరికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పగటి పూట వ్యాపారాలు పేరిట సంచరించే వ్యక్తులు పట్ల పోలీసులు నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంక్ పున:ప్రారంభం

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట మండలం పుట్రేల గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, జానపాటి సుబ్బయ్య ఏజెన్సీస్ ఆధ్వర్యంలో గురువారం పునఃప్రారంభం జరిగింది. విజయవాడ ఇండియన్ ఆయిల్ డివిజనల్ హెడ్ పి.అనిల్ కుమార్, సీనియర్ మేనేజర్ రిటైల్ సేల్స్ టి. అనిల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రిటైల్ సేల్స్ ఎ.శ్రీకాంత్ రెడ్డి, పుట్రేల డీలర్ జానపాటి కిరణ్ బాబు, గుడివాడ డీలర్ జి.మురళీధరరావు స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బందికి దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ హాస్పిటల్ సెక్యూరిటీ సిబ్బందికి కొత్త యునిఫామ్స్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు గురువారం పంపిణీ చేశారు. కొత్తగా వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది తమకు యునిఫాస్స్ లేవని, వాటి వల్ల ఉద్యోగ సమయం లో కొన్ని సమస్యలు వస్తున్నాయని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వారి సమస్యలను అర్థం చేసుకుని సూపరింటెండెంట్ డా. సత్యనారాయణ ఆధ్వర్యంలో సెక్యూరిటీ సిబ్బంది అందరికి కొత్త యునిఫామ్స్ అందించారు.

'మత్తు' అనర్థాలపై అవగాహన

విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ కానూరు గ్రామంలోని శ్రీ అన్నె శివ నాగేశ్వరావు అరుణ కుమారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలవుతారని అన్నారు. మత్తు పదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్స్ ప్రియాంక, జాకబ్ రాజు, నజ్మా హెబ్బుల్లా మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కుంగిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జ్యోతి చంద్రిక, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అబ్రహం పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని కొత్తపల్లి, మేడూరు గ్రామాల్లో గురువారం ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆయా పశు వైద్యులు సాయికృష్ణ, అభిలాష్ తెలిపారు. ఈ శిబిరాల్లో 53 గేదలకు సూడి పరీక్షలు నిర్వహించగా, 23 గేదెలకు కృత్రిమ గర్భధారణ చికిత్స నిర్వహించారు. మొత్తం రెండు గ్రామాల్లో 1400 పశువులకు చికిత్సల నిర్వహించి, ఉచితంగా మందులు అందజేసినట్లు వివరించారు.

బస్సు ఢీకొని వ్యవసాయ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-గంపలగూడెం: ఆర్టీసీ బస్సు మిర్చి కూలీల ఆటో ఢీకొన్న ఘటనలో వ్యక్తి మతి చెందినట్లు గంపలగూడెం హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్ తెలిపారు. బుధవారం మహారాష్ట్ర ముడిజా గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు గంపలగూడెం మండలం మిర్చి కోసేందుకు వచ్చారు. ఆటోలో ప్రయాణిస్తుండగా పెనుగొలను సబ్ స్టేషన్ సమీపాన ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్నట్లు చెప్పారు. ఇందులో ముడిజ గ్రామ నివాసి సుధాకర్ దేవాజి కీన్‌కర్ విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మతి చెందాడు. ఈ విషయమై పుష్ప సుధాకర్ కిన్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఘటనలో మరో ముగ్గురికి సాధారణ గాయాలు కాగా చికిత్స పొందుతున్నారు.

సిపిఎం అభిమాని లక్ష్మీకాంతమ్మ మృతి

విజయవాడ రూరల్ : సిపిఎం అభిమాని భీమవరపు లక్ష్మీకాంతమ్మ (86) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. సిపిఎం నున్న గ్రామ కార్యదర్శి గుంటక చిన్న వెంకటరెడ్డి సోదరి లక్ష్మీకాంతమ్మ పార్టీ కార్యకర్తల పట్ల ఎంతో ఆదరణ చూపేవారు. పార్టీకి ఆర్థికంగానూ తోడ్పడుతుండేవారు. ఆమె మృతి స్థానిక ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కళ్లం వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ వై.నాగిరెడ్డి, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఐడిబిఐ ఆర్థిక ఫలితాలు ప్రకటన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఐడిబిఐ బ్యాంక్ 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం (క్యూ3 ఎఫ్ వై25) ఆర్థిక ఫలితాలను ప్రకటించినట్లు బ్యాంక్ ఇంఛార్జ్ బి.ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ త్రైమాసికం నికర లాభం రూ.1,908 కోట్లు కాగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 31 శాతం వద్ధిని నమోదు చేసిందని తెలిపారు. నిర్వహణ లాభం రూ.2,802 కోట్లుగా ఉందని, అదే విధంగా ఎన్ఐ యం 5.17 శాతంగా, నికర వడ్డీ ఆదాయం ఏడాది నుంచి 23 శాతం వృద్ధితో రూ.4,228 కోట్లుగా ఉందని తెలిపారు. డిపాజిట్ ఖర్చు క్యూ3-2024కి 4.34శాతం నుండి 4.63 శాతంగా ఉందని, ఇది ఏడాది నుంచి 166 బిపిఎస్ క్యూ3-20248 1.70 శాతం 1.99 శాతం నమోదైందని తెలిపారు.

పలుచోట్ల లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో గురువారం కంచికచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 42 కిలోల కేక్‌ను నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు గుత్తా రత్నం, వేమా వెంకట్రావు, అనుమాల వాసు, నన్నపనేని బాబు, వేల్పుల శ్రీను పాల్గొన్నారు. **వత్సవాయి**: మండలంలోని పోలంపల్లి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కిలారు విశ్వనాథ్ చిన్ని, తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎస్ఐ ఉమామహేశ్వరావు, గ్రామ సీనియర్ నాయకులు సూర్యనారాయణ, నాగేశ్వరావు పాల్గొన్నారు. **తిరువూరు:** బోసు బొమ్మ సెంటర్‌లో, అన్న క్యాంటీన్ వద్ద ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తెలుగు యువత తిరువూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. **మైలవరం:** మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడారు.

జి.కొండూరులో...

కంచికచర్లలో...

జి.కొండూరు: విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లిలో మైలవరం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి మెండెం జమలయ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో శాసనసభ్యులు నివాసంలో టిడిపి నేతలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. **నందిగామ:** నందిగామ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భారీ కేక్ ను కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అధిక ధరలకు మందులు అమ్మితే చర్యలు

• డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ శర్మిష్ట

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలోని ప్రైవేట్ వైద్యశాలలను గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. ఎస్. శర్మిష్ట ఆకస్మిక తనిఖీ చేశారు. చల్లపల్లిలోని నల్లూరి హాస్పిటల్, ప్రశాంతి హాస్పిటల్, చిన్నారి చిల్డ్రన్స్ క్లినిక్,మానస హాస్పిటల్, నందన్ క్లినిక్, ఒక ఆర్ఎంపి క్లినిక్‌ను తనిఖీ చేశారు. ఆర్ఎంపీ క్లినిక్ రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్వహిస్తున్నట్లు ఆమె గుర్తించారు. ఎవరైనా వైద్యశాల రిజిస్ట్రేషన్ చేయకుండా నడపినట్లు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యశాలలో నిర్వహిస్తున్న మెడికల్ షాపుల్లో మందులు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేట్లకు విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు పూర్తి సౌకర్యాలు ఉండేలా ఆసుపత్రి నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. రోగ నిర్ధారణకు అవసరమైతేనే టెస్టులు చేయించాలని, రోగులపై భారం తగ్గించాలని అన్నారు. ఆసుపత్రులలో పరిశుభ్రత వాతావరణం కల్పించాలని అన్నారు.

ఆస్పత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న డిఎంహెచ్ఓ

ఆసుపత్రులలోని పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల పనితీరును పరిశీలించారు.

కేలండర్‌ను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో కృష్ణాజిల్లా ఎన్జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ అధ్యక్షులు కేపి రావు, ప్రధాన కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్, కష్ణాజిల్లా అసోసియేట్ అధ్యక్షుడు షేక్ ఫరీద్ భాష, మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మల ఫ్లొరెన్స్, సంయుక్త కార్యదర్శిలు వెంకటాద్రి, మనోజ్, కోశాధికారి పి.వి.ఆర్ ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు, శ్రీనివాస్, మహేష్, సోమశేఖర్, మహంకాళి, రమేష్ పాల్గొన్నారు.



పాపారావుకు సత్కారం

ప్రజాశక్తి-మోపిదేవి : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు జనసేన పార్టీ అభివద్ధి కోసం చేసిన సేవలను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గుర్తుంచుకుని సముచిత స్థానం కల్పించారని మోపిదేవి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు పేర్కొన్నారు. గురువారం ఉత్తర చిరువోలు లంక గ్రామంలో పరామర్శ నిమిత్తం వచ్చిన పాపారావు ను జనార్దన్ రావు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా తో ఘనంగా సత్కరించారు. కోస్తా తీరం వెంబడి ఉన్న మత్స్యకారుల అభివద్ధికి పాపారావు శక్తివంచన లేకుండా కషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, పీతా స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు

తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోడ్డుపక్కన కూరగాయలు, ఇతర వస్తువులు అమ్ముకుని జీవనం సాగిస్తున్న ఇద్దరు మహిళలకు, బట్టలు ఇస్త్రీచేసే వ్యక్తికి అవసరమైన ఇస్త్రీ బండి రోటరీ సర్వీస్ ట్రస్టు సహకారంతో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం అందచేశారు. క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ నాగసుబ్రమణ్యం ఈసందర్భంగా మాట్లాడుతూ రోడ్డపక్కన, ఇళ్ల వెంబడి తిరుగుతూ కూరగాయలు, ఆహార పదార్థాలు విక్రయిస్తూ జీవనోపాది పొంతున్న మహిళలకు సాయం చేయడం ద్వారా వారి ఆర్థిక స్వాలంబనకు తోడ్పడాలన్న ఉద్దేశంతో తోపుడు బండ్లు అందచేశానమన్నారు. రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్టు సెక్రటరీ వసంతరావు, క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఎం సంపత్ కుమార్, సయ్యద్ అనీస్ పాల్గొన్నారు.

పాఠశాలలకు కంప్యూటర్లు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఐడీబీఐ బ్యాంకు ఉయ్యూరు శాఖ ఆధ్వర్యంలో రూ. 70వేలు విలువచేసే కంప్యూటర్, యుపీఎస్, ఇనుప బీరువా, ఇతర పర్నీచర్ గురువారం అందచేశారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి ప్రయోజకులై పాఠ శాల, తల్లితండ్రులకు పేరు తేవాలని బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వి చందన్ ,బ్రాంచి మేనేజర్ జె కిరణ్ కుమార్ అన్నారు. పాఠశాలకు అవసరమైన కంప్యూటర్, ఫర్నీచర్ అందచేయడం పట్ల హెచ్ఎం కె జ్యోత్స్నదేవి, విద్యాకమిటీ చైర్మన్ శివసాయి ప్రసాద్ కతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ బి వీరాంజనేయులు, ఉపాధ్యాయుడు బలే ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** విద్యార్థులు బాగా చదువుకుని మంచి అభివృద్ధిలోకి రావాలని విజయవాడ రీజియన్ ఐడిబిఐ బ్యాంక్ అధికారులు కిరణ్‌కుమార్, వీరాంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని తాడంకి ఉన్నత పాఠశాలకు ఐడిబిఐ బ్యాంకు తరపున 65 వేల రూపాయల విలువగల కంప్యూటర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బందికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానంతో విద్యను అభ్యసించాలని బ్యాంకు అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎలమంచిలి నాగ శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్, పులి శ్రీనివాసరావు, కాంద్రు శేఖర్ పాల్గొన్నారు.

పమిడిముక్కల మండలం తాడంకి స్కూల్‌కు అందజేస్తున్న కంప్యూటర్

యాక్షన్ ప్లాన్ బ్రోచరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుడివాడ : డ్వాక్రాలో ఉన్న ప్రతి సభ్యురాలు కుటుంబ పోషణకు ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వారి ద్వారా అనేక వ్యాపారాలు నిర్వహిస్తుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పట్టణ పేదరిక నిర్మూలన భాగంగా ప్రతి కుటుంబం వంద శాతం కుటుంబ పోషణకు ఉపయోగపడేలా ఉండే యాక్షన్ ప్లాన్ బుక్స్‌ను కమిషనర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ వార్షికాదాయం రూ.1లక్షలోపున్న వారిని రూ.10లక్షల సూక్ష్మస్థాయి వ్యాపారవేత్తలుగా, చిన్న, స్థూలస్థాయి వ్యాపారవేత్తలుగా కుటుంబ వార్షికాదాయం రూ.కోటికి పైగా ఉన్నవారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నది ఈ కార్యాచరణ ప్రణాళిక ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఎం బసవేశ్వరరావు, సిఓలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

25న కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఈ నెల 25 శనివారం కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధాలీబచావో కార్యక్రమం నిర్వస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని, సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అయిందని, నిద్రపోతున్నటువంటి ఈ ప్రభుత్వాన్ని నిద్రలేపి వారి కర్తవ్యాన్ని గుర్తుచేసే విధంగా ప్లేట్లు, ఫోన్లతో మోగించి ప్రభుత్వాన్ని తమ కర్తవ్యాన్ని గుర్తు చేస్తామని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

పింఛన్ల తనిఖీ

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కోడూరు మండలంలో రూ.15వేల పింఛన్ తీసుకుం టున్న డిజేబుల్ పెన్షన్లను హెల్త్ డిపార్ట్మెంట్ స్పెషల్ టీమ్ సభ్యులు పరిశీలించారు. బుధ, గురువారాల్లో మండలంలోని లింగారెడ్డిపాలెం, ఉల్లిపాలెం, జయపురం, వి.కొత్తపాలెం, మాచవరం, గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా రూ.15వేలు పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులను ప్రభుత్వం నియమించిన జిల్లా పెన్షనర్ల తనఖీ బృందం, వైద్య బృందం ఆయా వ్యక్తులను పరీక్షలు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరించి యాప్లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పీహెచ్సీ డాక్టర్లు, పంచాయతీ,సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి-గన్నవరం : పట్టణంలోని రాయ నగర్‌లో దళితవాడ నుంచి ఆర్‌సిఎం చర్చి వరకు పక్క డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. మండల పరిషత్, గ్రామపంచాయతీ సంయుక్తంగా ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి నివాసితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమ్మరాజు సుధీర్ నేతత్వంలో రోడ్డుకు రెండు వైపులా పక్కా డ్రైనేజీ నిర్మాణానికి నిధులు రాబట్టారు. పాత డ్రైనేజీ నిర్మాణాలను తొలగించే పనులను గురువారం చేపట్టారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తయిన తర్వాత కారు రోడ్డు నిర్మాణానికి నిధులు వచ్చేలా కషి చేస్తామని సుధీర్ తెలిపారు.

'కొమ్మారెడ్డి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-బంటుమిల్లి : నియోజకవర్గ స్థాయి చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పెడనలో విద్యాశాఖ నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో తమ స్కూల్ విద్యార్థిని గీతికా ప్రియ (8వ తరగతి) ప్రథమ స్థానం, వక్తృత్వ పోటీల్లో మరో విద్యార్థి పేమల్ శ్రీహిత్ (6వ తరగతి) ప్రథమ స్థానం సాధించారన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెడన మండల విద్యాశాఖాధికారి సర్టిఫికెట్లను ప్రదానం చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ , స్కూల్ కరెస్పాండెంట్ శోభ, స్కూల్ హెచ్ఎం ఎన్ శ్రీనివాస రావులు అభినందించారు

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-బంటుమిల్లి : కృత్తివెన్ను మండలం సంగాముడి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నియోజకవర్గస్థాయి ఆటల పోటీలను పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుంద అన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఇష్టమైన ఆటలో రాణించాలని, క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు, యువకులకు విద్య, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

నేటి నుంచి సబ్ జోన్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : సబ్ జోన్ బాలుర ఆటల పోటీలను 24,25 తేదీలలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగ ణంలో నిర్వహిస్తున్నట్లు ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం జరిగిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. సబ్ జోన్ కార్యదర్శి యస్ వెంకటేశ్వరరావు మాట్లా డుతూ కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, త్రో బాల్, బాల్ బాడ్మింటన్, షటిల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, సాఫ్ట్ బాల్ క్రీడలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా శుక్రవారం (24 వ తేదీ) సీనియర్ బాలురకు, శనివారం (25 వ తేదీ) జూనియర్ బాలురకు పోటీలు జరుగుతాయని అలాగే బాలికల సబ్ జోన్ ఫిబ్రవరి 3వ తేదీన జరుగుతాయని వెంకటేశ్వరావు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉదయం 9గంటలకు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

25న విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొని జయప్రదం చేయాలని శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ ప్రిన్సిపాల్ కెజి స్ సాయిబాబా కోరారు. మండలంలోని పెద్ద ఆవుటపల్లి సాయి శ్రీనివాస హైస్కూల్ లో ఈ నెల 25 శనివారం ఉదయం నుంచి నియోజకవర్గ స్థాయిలో గల 8వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు తమ తల్లిదండ్రులు అయిన కొండవీటి శకుంతల, కొండవీటి శ్రీనివాసరావుల జ్ఞాపకార్థం క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. పాల్గొన దలచిన వారు ఎవరైనా ఇద్దరు ఒక టీం గా ఏర్పడి పాల్గొనాలని సాయి బాబా సూచించారు. పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు ట్రోఫీ సర్టిఫికెట్లు అందజేస్తాం అని అన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ ను 8309333343 సంప్రదించాలని సూచించారు.

క్యాట్ ఫైనల్లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం చైతన్య పాఠశాలలో బుధవారం జరిగిన కేఏటి (నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) లెవెల్ టు పరీక్షలో మొత్తం 53 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 43 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సయ్యద్ ఐనూల్ తెలిపారు. 43 మంది విద్యార్థుల్లో ఐదుగురు విద్యార్థులు కే హర్షవర్ధన్, పి ఉజ్వల రాజ్, డి జాహ్నవి రామకాళేశ్వరి, బి సాత్విక, ఏ ధ్రువిక నగదు బహుమతి, మెడల్, సర్టిఫికెట్ గెలుచుకున్నారని తెలిపారు. వీరిని ఈజిఎం మురళీకృష్ణ ఆర్ఐ వినోద్ అభినందించారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణ పరిధిలోని కమ్మ కళ్యాణ మండపంలో శ్రీవిద్య స్కూల్ ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలలో ఒత్తిడిని ఎలా జయించాలి, మంచి మార్కులు ఎలా సాధించాలనే అంశంపై ప్రత్యేక మోటివేషన్ తరగతులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ సుధీర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల సమయంలో అపోహలు, ఆందోళన విడనాడి ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నేతాజీ 125వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నేతాజీ నగర్‌లో 11వ వార్డులో నేతాజీ బొమ్మ వద్ద గత ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు గురువారం రాత్రి బహుమతులు పంపిణీ చేశారు. సుమారు 60 మంది మహిళలు పాల్గొని తమ యొక్క కళాఖండాలను తీర్చిదిద్దారు. ప్రథమ బహుమతిగా దువ్వెల సునీత రూ.3116, రెండో బహుమతిగా తోటకూర జ్యోతి రూ.2116, మూడో బహుమతిగా మారం లక్ష్మి రూ.1116 గెలుచుకున్నారు. మండవ వరలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మండవ పిచ్చయ్య , నేతాజీ నగర్ యూత్ కమిటీ విజేతలకు బహుమతులు అందించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ఆకర్షణీయమైన శారీ తో పాటు వంటింట్లో ఉపయోగపడే ఆరు రకాల సరుకులను కావ్య ఏజెన్సీ అందజేశారు. మహమ్మద్ నూరుద్దీన్ ప్రముఖ ఏరోబిక్ మాస్టారు, అభిమన్యునందిగామ పట్టణ ఎస్ఐ, డాక్టర్ ఎం విజయ రామన్ (ప్రముఖ వైద్యులు), రమణ బాబు నందిగామ మున్సిపల్ కమిషనర్లలను సన్మానించారు. నేతాజీ విగ్రహ పరిరక్షణ కమిటీ చైర్మన్ దాదా హుస్సేన్, సీనియర్ న్యాయవాది షేక్ సైదా, షేక్ మహమ్మద్ రసూల్, గురునాథం, గాంధీ కావ్య ఏజెన్సీ అధినేత లక్ష్మీనారాయణ, నందిగామ ప్రముఖులు మారం అమరయ్య, వాసవి క్లబ్ చైర్మన్ కొప్పు మురళి పాల్గొన్నారు.

సామ్రాజ్యవాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన బోస్

జయంతి కార్యక్రమాల్లో నేతలు

ప్రజాశక్తి-వన్‌టౌన్ : సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ పోరాడారని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ 124వ జయంతి సందర్భంగా గురువారం 52వ డివిజన్ మల్లికార్జునపేట హోచ్‌మిన్ గ్రంధాలయం వద్ద బోస్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ దేశాన్ని దురాక్రమణ చేసిన బిటిష్ సామ్రాజ్యవాద పాలకులను దేశం నుండి తరిమికొట్టేందుకు అందరూ ఏకం కావాలని బోస్ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. దేశంలో ప్రజల ఐక్యతను చీలుస్తున్న మతోన్మాద శక్తులను ఎదుర్కొని ఐక్యంగా దేశానికి స్వాతంత్రం సాధించుకోవాలని ఆనాడే పిలుపునిచ్చారని తెలిపారు. బోస్ ఆకాంక్ష మేరకు దేశ ప్రజలు కులమతాలకు అతీతంగా పోరాడి స్వాతంత్రాన్ని సాధించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.ప్రవీణ్, సర్కిల్ వన్ కార్యదర్శి వి.సాంబులు. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ:** దేశ స్వాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాట సేవలను ఎప్పటికి మరువలేమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని గురువారం 27వ డివిజన్ కొత్తవంతెన వద్ద ఆయన విగ్రహానికి వైసీపీ కార్పొరేటర్లు కొండాయిగుంట మల్లేశ్వరి, శర్వాణి మూర్తితో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురిటి శివ, అంజి బాబు, దుర్గారావు, కాళ్ళ ఆదినారాయణ, కాళ్ళ శ్రీను, ప్రేమ్, కుమార్, మాత మహేష్, బంకా బాబీ, ఏపూరి మనోహర్, వీరవల్లి ఆచారి, రవివర్మ పాల్గొన్నారు. రామ్మోహన గ్రంధాలయంలో గ్రంధాలయ అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బోస్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సభ్యులు మాధవరావు, నాగభూషణం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమ ప్రతి ఒక్కరికి ఆదర్శమని స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం స్థానిక ఎల్బీఆర్సీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనవ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హిందూ ఫౌజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి శివ హరిప్రసాద్, ఎస్ ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. **తిరువూరు:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు తిరువూరు నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.నరసింహారావు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.సురేష్, కరస్పాండెంట్ వి.నాగేశ్వరావు, డైరెక్టర్ కె.శేషగిరిరావు, చైర్మన్ డి.హనుమంతరావు, టి.సూరిబాబు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ టిడిపి అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు బద్దు నాయక్, కన్నమాల శామ్యూల్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. **గంపలగూడెం:** స్థానిక కృష్ణవేణి స్కూల్లో బోస్ చిత్రపటానికి కరస్పాండెంట్ శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **వీరులపాడు:** జయంతి గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చీధిరాల భారతరెడ్డి నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **నందిగామ:** నందిగామ కాకాని నగర్ కార్యాలయంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూటమినేతలతో కలిసి బోస్ చిత్రపటానికి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళులర్పించారు.

వీరులపాడులో...

సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బోయి సత్యబాబు తదితరులు

మైలవరంలో...

సర్వే పెండింగ్ పారితోషికం చెల్లించాలి : ఎ.కమల

ప్రజాశక్తి-వత్సవాయి : ఎన్ఎల్ఇపి సర్వే నిమిత్తం మగ వలంటీర్‌కు ఇవ్వాల్సిన పెండింగ్ పారితోషకాన్ని వెంటనే చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఏ.కమల డిమాండ్ చేశారు. వత్సవాయి వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆశ వర్కర్ల మండల విస్తతస్థాయి సమావేశం జి.నాగేశ్వరి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ ఈనెల 20 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు జాతీయ కుష్టి వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. సర్వే ప్రతి సంవత్సరం రెండు విడతలుగా జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం 2022లోనే ఈసర్వేకు బడ్జెట్లో మగ వలంటీర్‌కు 14 రోజులకు రూ.500, లెప్రసీపై సమావేశానికి హాజరైనందుకు ఆశా వర్కర్ రూ.50, మగ వలంటీర్‌కి రూ.50 చొప్పున కేటాయించారన్నారు. ప్రస్తుత సర్వేతో నాలుగుసార్లు సర్వే చేసినప్పటికీ, ఒక్కదానికి మాత్రమే పారితోషకం చెల్లించారని తెలిపారు. అవి కూడా కొన్నిచోట్ల అందని పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి.ఉమా, డి.ఎల్.శైలజ, కె.శ్రీలక్ష్మి, సౌజన్య, సుగుణ, సూజాత పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎ.కమల

25న ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

డాక్టర్ మోహనరావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ కొండపల్లిలో రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 25న ఆసుపత్రి ఆవరణలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ మామిడి సీతారామారావు, డాక్టర్ మామిడి రత్నమోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ ఎంవి మోహన్ రావు అడుగుజాడల్లో గ్రామీణ ప్రాంతాలు సైతం అత్యాధునిక వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో 1999లో కొండపల్లిలో డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ పున:ప్రారంభం చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ యలమంచిలి రాజారావు, ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సూరపనేని సుధాకర్ ప్రారంభిస్తారన్నారు. బోన్ డెన్సిటోమెట్రీ - ఎముకల్లో సాంద్రత (మహిళలకు ప్రత్యేకం), షుగర్, సీరమ్ క్రియాటిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. శిబిరంలో వైద్య సేవలు పొందే వారు శుక్రవారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల్లోపు 9000328353, 0866-2872860 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

200 మందికి చీరలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ

నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో శ్రీనివాసానగర్ బాంక్ కాలనీలో పల్ల శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహనరావు కేక్ కట్ చేశారు. 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ, సురేంద్ర, చలసాని రోజా, సౌజన్య, రాజా పాల్గొన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ ఎంపి కేశినేని చిన్ని కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపి కేశినేని శివనాథ్ కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామ రాజు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, మాజీ మేయర్ తాడి శకుంతల, టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావు, నరసింహాచౌదరి, తుమ్మాటి ప్రేమ్ నాథ్, జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు కరీముల్లా పాల్గొన్నారు.

లోకేష్ పుట్టినరోజు వేడుకలు

బందరులో దుప్పట్లు అందిస్తున్న దృశ్యం

గన్నవరంలో...

అవనిగడ్డ మండలంలో కేకు కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో తీసుకుని వెళ్ళేందుకు మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అందరికీ స్ఫూర్తి దాయకమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం మచిలీపట్నం నియోజక వర్గంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. వాడవాడలా కేక్ కట్టింగ్లు, పేదలకు అన్నదానాలు చేసారు. 22 వడివిజన్లో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి రవీంద్ర కేక్ కట్ చేసారు. పేదలకు అన్నదానం చేసారు. ఈడేపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర వృద్ధులకు పళ్ళు పంపిణీ చేసారు. దప్పట్లు అంద చేసారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, టీడీపీ కార్పొరేటర్లు చిత్తజల్లు నాగరాము, దింటకుర్తి సుధాకర్, మరకాని సమతాకీర్తి, అన్నం ఆనంద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చుల బోసుబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లిలో నిర్వహించిన కార్యక్ర మంలో టిడిపి మండల అధ్యక్షుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బాండ్ల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలిలో 42 కేజీల కేకును టిడిపి నాయకులు కట్ చేశారు. టిడిపి నియోజకవర్గ నేత బొబ్బా గోవర్ధన్, మోర్ల రాంబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, నీటి సంఘం డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి :** లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మోపిదేవి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కేకు కట్ చేసి మిఠాయిలు పంచారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి రావిరత్నగిరి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు నలకుర్తి కష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంక ట్రావు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. తెలుగు యువత ఏర్పాటు చేసిన భారీ కేకును వెంకట్రావు, దొంతు చిన్న కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, కొమ్మరాజు సుధీర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), దాసం రామకష్ణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కూటమి నాయకులు కొండవీటి కోటి, మండల జనసేన పార్టీ ఉపధ్యక్షులు సుగ్గున పవన్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద నియోజకవర్గ నాయకులు ఎన్నారై బోబ్బా గోవర్ధన్ కేకు కత్తిరించి నాయకులకు కార్యకర్తల కు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పళ్ళు రొట్టెలు అందజేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, పార్టీ నాయకులు విశ్వనాథపల్లి పాప, పర్చురి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక ఏలూరురోడ్డు లోని టిడిపి కార్యాలయ ప్రజావేదికలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, ఆర్యవైశ్య సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి మండలంలో జరిగిన వేడుకల్లో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేశారు. టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు టిడిపి కన్వీనర్ కూనపు రెడ్డి వీరబాబు, నీటి సంఘాల చైర్మన్ బొర్రా కాశీ, యిల్లూరి లీలకష్ణ, అంగర రంగనాథ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరు ప్రధాన సెంటర్లో కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ,టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కోడూరు టీడీపీ టౌన్ అధ్యక్షులు పూతబోయిన శ్రీనివాసరావు, వేములపల్లి రాజేష్, పిల్లి మల్లికార్జునరావు, వేములపల్లి శ్రీకష్ణ, అప్పికట్ల రవీంద్ర పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపునకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వివిధ అభివద్ధి పనులను చేపట్టి పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో ఆయన గ్రామీణ నీటి సరఫరా (ఆర్ డబ్ల్యూ ఎస్) అధికారులతో పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం ఏర్పాటుకు పైపు లైన్ నిర్మాణం, మైక్రో ఫిల్టర్ల ఏర్పాటు తదితర పనులకు జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్టీ), కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), ఎంపీల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను సత్వరమే పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా పూర్తి చేసిన పనులకు బిల్లులను రూపొందించి కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారి నటరాజ్, గనుల శాఖాధికారి కొండారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

25న జాతీయ ఓటర్ల దినోత్సవం : డిఆర్ఓ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు అధికారులను ఆదేశించారు. గురువారం డిఆర్ఓ తమ ఛాంబర్ లో అధికారులతో సమావేశం నిర్వహించి జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఈనెల 25వ తేదీ జిల్లా కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. 25వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని, ఈ ర్యాలీలో ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేస్తూ ఓటు ప్రాముఖ్యత తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిస్తారన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

కంకిపాడు మండలంలో..

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం కంకిపాడు పశు వైద్యఅధికారి డాక్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి. నాయకులు పదివేల రూపాయల విలువగల గల మందులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేరుగు. చంద్రశేఖర్, ఎంపిటిసి సభ్యురాలు చుండురు నిర్మల కుమారి, పెమమూరు అట్టేసెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పశువులు, గొర్రెలకు వైద్యం చేసి ఉచితంగా మందులు అందించారు. అలాగే మండలంలోని నెప్పల్లి గ్రామంలో కూడా డాక్టర్ రంగారావు ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు కొలుసు గోవిందు, నీటి సంఘం అధ్వకులు డి. శ్రీనివాసురావు, గొర్రెల సంఘం అధ్యకులు కొలుసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండలంలోని మోపిదేవి, లంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ మోర్ల జ్యోత్స్న ప్రారంభించారు. మండల పశు వైద్య అధికారి నందకిషోర్ పాల్గొన్నారు. కోసూరువారిపాలెం గ్రామంలో కూడా వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో పెదకళ్ళపల్లి పశువైద్యారాలు గుల్జార్ బేగం, లక్ష్మీనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోసూరు అనూష, కోసూరు శివనాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం తాల్లపాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ అధ్వర్యం లో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్నీ తాళ్లపాలెం గ్రామ సర్పంచ్ మధిరి అశ్విని, కొనకళ్ల నాగరాజు లు పాల్గొని ప్రారంబించారు. ఈ శిభిరంలో గొర్రెలకు టీకాలు, నట్టల నివారణ మందు, దూడలకు నట్టల నివారణ మందు అందించారు. మండల పశువైద్య అధికారి డా.దీపక్ డానియల్, రామారావు, ఎం.వీరబాబుపాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల సంక్రాంతి సంబరాల్లో భాగంగా మచిలీపట్నంలో వీరనాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాల బాలికలు ఉత్తమ ప్రతిభ కనపరిచినందు కుగాను వారిని గురువారం అవనిగడ్డ డిఎస్పి టీ. విద్యాశ్రీ అభినందించారు. పాఠశాల వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో డిఎస్పి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల బాలుర కబడ్డీ జూనియర్స్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రూ 25000 బహుమతితో పాటు బెస్ట్ రైడర్గా ఎస్ చరణ్ కు రూ పదివేల బహుమతి సాధించగా బాలికల కబడ్డి జూనియర్స్ విభాగంలో మూడోస్థానంలో నిలిచి రూ పదివేల బహుమతి గెలుపొందారు. అదే విధంగా చెస్ జూనియర్స్ భాగంలో కే ప్రవీణ్, దేవి, లాస్యని, భవితశ్రీ, ప్రజ్వల అఖిల్‌లకు బెస్ట్ ప్లేయర్ అవార్డులు గెలిచారు. దీనితో స్వాతంత్ర సమరయోధులు కీర్తిశేషులు సుభాష్ చంద్రబోస్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డిఎస్పీ పాల్గొని విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎం మణిబాబు, కమిటీ సభ్యులు పాఠశాల హెచ్ఎం జివన్బి గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీవిద్య

కోతుల బెడద నుండి రక్షించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : కోతుల బెడద నుండి గ్రామస్తులను రక్షించాలని మొవ్వ సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు కోరారు. గురు వారం ఆయన కూచిపూడిలో మాట్లాడుతూ మొవ్వ మండల పరిధిలోని చినముత్తేవిలో కోతులు గ్రామస్తులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున గ్రామంలో తిష్ట వేసిన కోతులు ఇళ్లల్లో చొరబడి ఆహార పదార్థాలలో పాడు చేస్తున్నాయని, దొరికిన వస్తువులను తీసుకెళుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. మహిళలు ,చిన్నారులు, వద్ధులు, వికలాంగులు ఈ కోతుల బెడదకు గురి అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. హొటళ్ల లో,దుకాణాల్లో చొరబడి తినుబండారాలను తీసుకుని అవుతున్నాయని యజమాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చిన ముత్తేవి గ్రామంలో అన్ని వర్గాల ప్రజానీకాన్ని కోతులు బెడద నుండి కాపాడాలని కోరారు.

జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా మొగిలేస్వర గుప్తా

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి వాస్తవ్యులు చల్లపల్లిలో ప్రముఖ వ్యాపారవేత్త విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తా కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగసాయి శ్రీనివాస్ ఏలియాస్ సాయి ప్రకటించారు. మోపిదేవి, చల్లపల్లి కేంద్రంగా మొగిలేశ్వర గుప్తా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు బాధితులకు అండగా ఉంటున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు గా పదవి వివరించడం పట్ల మోపిదేవి కి చెందిన విస్సంసెట్టి రాజబాబు స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

వివేకానంద పురస్కారం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అనపర్తిలో రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో రామకష్ణ మిషన్ వారు 2025 సంవత్సరానికి గాను అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాదుకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం 2025 అందుకున్నారు. గురువారం రాజమండ్రిలో రామకృష్ణ మిషన్ రాజమండ్రి అధ్యక్షులు స్వామి పరిజ్ఞే యానందాజీ మహారాజ్ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకష్ణారెడ్డి బుద్ధ ప్రసాదను ఘనంగా సత్కరించి పురస్కారం ప్రధానం చేశారు.

పారాలీగల్ వలంటీర్లకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా న్యాయసేవాధికార సంస్థ, మచిలీపట్నం, మండల న్యాయ సేవాధికార సంస్థలలో పారా లీగల్ వాలంటీర్లుగా పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక గురువారం ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి చదివి ఎటువంటి పారితోషకం ఆశించకుండా, సామజిక సేవ చేయాలి అనుకున్నవారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.మచిలీపట్నం (50) విజయవాడ (25) గుడివాడ (25), నూజివీడు (25), నందిగామ (25), అవనిగడ్డ (25) కైకలూరు(25), గన్నవరం(25), తిరువూరు (25) జగ్గయ్యపేట (25), బంటుమిల్లి (25) మైలవరం(25) ఖాళీలు ఉన్నాయన్నారు. ప్రవేటు టీచర్లు, రిటైర్డ్ ప్రభుత్యోద్యోగం, సీనియర్ సిటిజన్స్, అంగన్ వాడీ వర్కర్లు, డాక్టర్లు, విద్యార్థులు, లా విద్యార్థులు, ఎన్ జి ఓ స్ మహిళలు, తదితరులు అర్హత, ఆసక్తి కలిగిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థ. మచిలీపట్నం నందు అప్లికేషన్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీలోపు దరఖాస్తు చేసుకోవా లన్నారు. దరఖాస్తులు కావలసిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సూర్యఘర్‌పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-కంచికచర్ల: సూర్య ఘర్ పథకంపై కంచికచర్ల మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కంచికచర్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీ కుమారి, ఈఓఆర్డీ శ్రీనివాస్, పరిటాలలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ జాహ్నవి, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ బిల్లుల ఆదా కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్ వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జాహ్నవి మాట్లాడుతూ కేంద్ర కమిటీ ఆదర్శ గ్రామ జాబితాలో భాగంగా పరిటాల గుర్తించడం జరిగిందన్నారు. సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో నివాస గహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వి.బ్రహ్మం, సుబ్రమణ్యం, రామారావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని చిల్లకల్లు పంచాయతీ కార్యాలయం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ అధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహశీల్దార్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నుండి స్థానిక బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం గురించి గురువారం ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జమలయ్య, తహసిల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఆర్‌ఎస్ ఏఈ విజయ్ భాస్కర్, ఏపిఓ అనురాధ పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్యా కవిత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వసంతరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఇబ్రహీంపట్నం కె.వెంకన్న పాల్గొన్నారు. **గంపలగూడెం:** మండల కేంద్రమైన గంపలగూడెం లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద సోలార్ విద్యుత్‌పై అవగాహన కల్పిస్తూ అధికారులు గురువారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ సెంటర్ వద్ద ఎంపీడీవో పివిఎస్ నాగేశ్వరరావు ర్యాలీని ప్రారంభించగా తోటమూల వరకు నిర్వహించారు. గాదివారిగూడెంలో సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

విస్సన్నపేటలో...

గుంటుపల్లిలో...

చెస్‌లో విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బొబ్బా రత్నారావు మెమోరియల్ చెస్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎంపి కేశినేని శివనాథ్ నగదు బహుమతులు అందజేశారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో చెస్ అంతర్జాతీయ కోచ్ వీఆర్ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ విజేతలు గురువారం కలిశారు. విజేతలకు ఎంపి కేశినేని శివనాథ్ మొత్తం రూ.1.12 లక్షల నగదు బహుమతులు అందజేశారు. ఈ చెస్ టోర్నమెంట్‌లో చిరాగ్ కొమ్మినేని విజేత గా నిలిచారు. సెకండ్ విన్నర్ శౌర్య కొండూరు, థర్డ్ విన్నర్‌గా హర్షిత సాయి గెలిచారు. మొదటి తరగతి చదివే విద్యార్థులు రాఫ్విక్ యెర్నేని ప్రథమ బహుమతి, కెవల్ జైన్ ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి సహస్ర కొల్లి గెలిచారు. మొదటి తరగతి నుంచి ఏడవ తరగతి నిర్వహించిన ఈ పోటీల్లో తరగతి వారీగా గెలిచిన విద్యార్థులకు మొదటి,ద్వితీయ, తతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బొబ్బా శ్రీనివాస్ కుమార్, సెక్రటరీ ఎన్.సుజాత పాల్గొన్నారు.

విద్యతోనే భవిష్యత్తు : నవ్య

ప్రజాశక్తి-తిరువూరు: ప్రతి విద్యార్థి ఏర్పర్చుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే చదువు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, తద్వారా ఉన్నత స్థానానికి చేరుకోగలమని పర్వతోహకురాలు డాక్టర్ ఎం.నవ్య తెలిపారు. తిరువూరు మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు వారం

జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యవ్వన దశలో అనేక సవాళ్ళను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఉపాధ్యాయ సిబ్బంది సూచనలతో వాటిని అధిగమించాలని తెలిపారు. అనంతరం నవ్యను ఉపాధ్యాయలు, సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు జి. ఆదిలక్ష్మీ, జనవిజ్ఞానివేదిక జిల్లా కార్యద ర్శి ఎం. రాం ప్రదీప్, మండల ప్రధానకార్యదర్శి డి. సుదర్శన్, ఉపాధ్యాయులు వి. సాయిరాం, ఎస్. రాజేంద్ర ప్రసాద్, ఎస్. రామారావు, ఏ.వెం కటేశ్వర్లు పాల్గొన్నారు.

గర్భాశయ కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్లో గైనకాలజిస్ట్ తాళ్లూరి రామకోటేశ్వరావు మహిళలకు వచ్చే గర్భాశయ కేన్సర్‌పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమస్యకు పరిష్కారంగా 9 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు గల ఆ డపిల్లలు హెచ్‌పివి వ్యాక్సిన్లు రెండు డోసులు తీసుకున్నట్లయితే జీవితంలో ఈ కేన్సర్ అనేది దరిచేరదన్నారు. ఆడపిల్లల్లో వచ్చే ఆరోగ్య సమస్యలకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం కిషోర్ బాబు, ప్రిన్సిపల్ ఆర్.వెంకటనారాయణ, పద్మావతి పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే : వసంత

ప్రజాశక్తి-మైలవరం: చదువుతో పాటు ఆటపాటలు కూడా ముఖ్యమని స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని చంద్రగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులు పాటు జరిగే నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఏపీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థి విద్యార్థులకు అండర్ 14, 17 విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

నామినేటెడ్ పదవులపై తుది నిర్ణయం నాదే : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలో తనదే తుది నిర్ణయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. కొంతమంది నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నామినేటెడ్ పదవుల విషయంలో ఇతర నియోజకవర్గాలల ప్రజాప్రతినిధులతో తనకు సిఫార్సులు చేస్తే ఎలాంటి ఫలితమూ ఉండదని తెలిపారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో గురువారం జరిగిన కేఏటి (నాలెడ్జ్ అసైన్మెంట్ టెస్ట్) లెవెల్ 2 ఎగ్జామ్ లో మొత్తం 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఐదుగురు విద్యార్థులు నగదు బహుమతితో పాటు మెడల్ సర్టిఫికెట్, 17 మంది విద్యార్థులు మెడల్, 20 మంది విద్యార్థులు సర్టిఫికెట్

గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వంగూరి కృష్ణ తెలిపారు. వేనీషా, తేజ, కీర్తన, అభినవ్, ఆర్య, ఉన్మేష్, సాత్విక్ నగదు గెలుచుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఈజీఎం మురళీకృష్ణ ఆర్ఐటి వినోద్, ప్రిన్సిపాల్ ఒంగోల కృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ కే లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌కె నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

మందుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-కంచికచర్ల: మందుల దుకాణంలో తప్పనిసరిగా ఫార్మలిస్ట్ సర్టిఫికెట్ తో పాటు ఫారం లిస్ట్ కూడా తప్పక ఉండాలని తహసిల్దార్ పి జాహ్నవి సూచించారు. కంచికచర్లలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మెడికల్ షాపులు, చెవిటికల్లు సెంటర్లో ఉన్న మెడికల్ షాపులను గురువారం తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మెడికల్ షాపులో ఫార్మలిస్ట్ సర్టిఫికెట్ ఎవరు పేరుతో అయితే ఉందో వారు తప్పకుండా మెడికల్ షాప్‌లో ఉండాలన్నారు. అదేవిధంగా మెడికల్ షాపులకు మందులు కోసం వచ్చే వారి వద్ద తప్పనిసరిగా డాక్టర్ రాసిన మెడిసిన్ స్లిప్పు ఉండాలన్నారు. అదేవిధంగా షాపులో మందులు ఎక్స్పైరీ డేట్ చూసుకొని విక్రయాలు జరపాలన్నారు.
గంపలగూడెం: ప్రజా సంబంధాల పరమైన వ్యాపార నిర్వహణలో పొరపాట్లు జరిగితే సహించేది లేదని గంపలగూడెం తహసిల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి హెచ్చరించారు. గురువారం మండలంలోని పెనుగొలను గ్రామాన్ని సందర్శించి, అక్కడున్న

పెట్రోల్ బంక్, మందుల దుకాణం, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, దుకాణ యజమానులకు తగు సూచనలు చేశారు. పెట్రోల్ బంక్ నందు నగదుకు తగిన పెట్రోల్ వస్తుందా, లేదా అని పరిశీలన చేశారు. చిన్న చిన్న సమస్యలను గుర్తించి, కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో దుర్గాభవానీ ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్లస్టర్ విశ్వవిద్యాలయం, గురజాడ ఫౌండేషన్ (అమెరికా), ప్రకాశిక అంతర్జాల పత్రిక సంయుక్తంగా మహాకవి గురజాడ అప్పారావు 109వ వర్ధంతి సందర్భంగా డిగ్రీ, పిజి విద్యార్థులకు 'గురజాడ భావస్ఫూర్తి' అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి వ్యాసరచన పోటీల్లో విజయవాడలోని పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తతీయ సంవత్సరం బి.సి.ఎ. విద్యార్థిని బాగ్ దుర్గాభవాని నగదు బహుమతి, ప్రశంసపత్రం గెలుపొందడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి. జంపాల, తెలుగు శాఖాధ్యక్షులు డా.ఎన్.శివకుమార్, సహాయక ఆచార్యులు డా. పి. నీరజ, జి.శేషారత్నం, డాక్టర్ సశ్రీ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఆరోగ్య బీమా అల్టిమేట్ కేర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థల్లో ఒకటైన కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆరోగ్య పరిరక్షణలో ఒక నూతన బెంచ్‌మార్క్ సాధనకు అద్భుతమైన ఆరోగ్య బీమా అల్టిమేట్ కేర్‌ను ఆవిష్కరించినట్లు సంస్థ డిస్ట్రిబ్యూషన్ హెడ్ అజయ్ షా తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుకోని వైద్య అత్యవసర పరిస్థితులను పరిష్కరించుటకు, ఆరోగ్యంగా ఉండటానికి రివార్డ్‌లను అందించుటకు అనేక రకాల ప్రయోజనాలను కలిగి ఉన్న పాలసీ అల్టిమేట్ కేర్ ఆరోగ్య బీమా పథకం అన్నారు. పాలసీదారు కోసం ఎన్నో విలువైన అంశాలను జోడించిన ఆరోగ్య పథకం.అని తెలిపారు. పాలసీదారులు ఈ బీమా పథకం ద్వారా మనీబ్యాక్, లాయల్టీ బూస్ట్, వెల్నెస్ డిస్కౌంట్, ఇన్ఫినిటీ బోనస్ ఇంకా అనేక రకాల ప్రయోజనాలను పొందుతారని తెలిపారు. విస్తృతమైన ఆరోగ్య కవరేజీని అందించటమే కాక, మనీబ్యాక్ ఫీచర్ కలిగిన పాలసీ అల్టిమేట్ కేర్ అని తెలిపారు. ఇది పాలసీదారులు ఆరోగ్యంగా ఉండటానికి రివార్డ్ అందిస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.